నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

నాటిపాటలెల్ల నద్భుతమైనట్టి
భావజాలమునను వాసికెక్కె
నేటి పాటలన్ని మేటివేమియు కావు
పిచ్చికూతలౌను నచ్చముగను

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


సంచిక : 116 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 25-7-2025 పేజిలు -8 | వెల: రూ. 5.00



## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం

కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

లండన్ జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి.

-మిగతా 2 లో



## దేశానికి దిశ చూపేలా
# తెలంగాణ కులగణన

### రాహుల్ హామీ మేరకు పకడ్బందీగ సర్వే

- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బీసీకోటా ఆమోదించేలా కేంద్రం పై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్ద మా పోరాటం
- తెలంగాణ కులగణనపై సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు...

కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

-మిగతా 2 లో



## కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కేటీఆర్

హైదరాబాద్, జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన

-మిగతా 2 లో




## కాంగ్రెస్ పాలనలో దోపిడీ కూడా పారదర్శకమే

హైదరాబాద్
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతా బహిరంగమే.. కాంగ్రెస్ పాలనలో దోపిడీ కూడా పారదర్శకమే అని రేవంత్ సర్కార్‌ను ఉద్దేశించి ఆర్ఎస్పీ విమర్శించారు.రేవంత్ రెడ్డి గారూ.. బీజేపీకి చెందిన ఒక ఆంధ్ర ప్రాంతపు అగ్ర ఎంపీ సీఎం రమేష్ కంపెనీకి మీకు అత్యంత ఇష్టమైన ఫ్యూచర్ సిటీ అంటున్నరు కొందరు రోడ్ల కాంట్రాక్టు బహిరంగంగానే వచ్చిందా?

-మిగతా 2 లో




## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

- కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
- మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ
రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు

-మిగతా 3 లో



## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష

న్యూఢిల్లీ, జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న

-మిగతా 2 లో

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక
# వ్యవస్థగా తెలంగాణ

### దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా



- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్న ప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ

-మిగతా 2 లో



## కుటుంబాన్ని రోడ్డున పడేసిన
# ఇందిరమ్మ ఇంటి పత్రం

### గూడు కూల్చేశాక చల్లగా సారీ

- ఓ పంచాయతీ కార్యదర్శి చేసిన పొరపాటుతో రోడ్డున పడిన కుటుంబం
- ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని చెప్పడంతో ఉన్న ఇంటిని కూల్చివేసిన దంపతులు
- నిర్మాణానికి సిద్ధమయ్యే సమయంలో వేరొకరికి మంజూరైందని చెప్పిన వైనం





హైదరాబాద్,జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
పేదలకు సొంత గూడు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చినప్పటికీ, కొంత మంది అధికారులు చేస్తున్న చిన్న చిన్న పొరపాట్ల వల్ల పలుచోట్ల పథకం లక్ష్యం దెబ్బతింటోంది. తాజాగా ఇలాంటి ఘటనే హనుమకొండ జిల్లాలో జరిగింది. ఇల్లు మంజూరైందని

-మిగతా 2 లో



## భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన



వాషింగ్టన్, జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను

-మిగతా 2 లో

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

(మొదటి తరువాయి)


పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్-బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు



(మొదటి తరువాయి)

నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. ఢిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉదృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పుడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

(మొదటి తరువాయి)

ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

(మొదటి తరువాయి)

కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# కుటుంబాన్ని రోడ్డున పడేసిన ఇందిరమ్మ ఇంటి పత్రం

(మొదటి తరువాయి)

పంచాయతీ సెక్రటరీ చెప్పడంతో ఉన్న ఇంటిని కూల్చి వేశారు ఆ దంపతులు. చివరకు ఇళ్లు మంజూరైంది వేరొకరికి అని తెలియడంతో కంగుతిన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇంతకీ ఏం జరిగింది? బాధితులు ఏమంటున్నారు? వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లాలోని దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో ఓ పంచాయతీ కార్యదర్శి చేసిన పొరపాటు వల్ల ఓ కుటుంబం రోడ్డున పడింది. గ్రామానికి చెందిన పోటు రవి, సునీత దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందంటూ కొద్ది రోజుల కిందట పంచాయతీ సెక్రటరీ మంజూరు పత్రాన్ని అందజేశారు. దీంతో శిథిలావస్థలోని రేకుల ఇంటిని వారు కూల్చివేశారు. పిల్లర్ల కోసం గుంతలు తవ్వుదామనుకుని సిద్ధమయ్యే సమయంలో ఆమె నిర్మాణ స్థలం వద్దకు వచ్చి 'మీకు ఇల్లు మంజూరు కాలేదు, ఆ మంజూరు పత్రం మీది కాదు' అని చెప్పారు. ఒకే రకమైన పేర్లు ఉండటంతో మరొకరికి మంజూరైన పత్రాన్ని మీకు ఇచ్చామంటూ చెప్పి దాన్ని వెనక్కి తీసుకున్నారు. దీంతో బాధిత దంపతులు మాట్లాడుతూ ఇల్లు మంజూరైందని పంచాయతీ కార్యదర్శి చెప్పడంతో ఉన్న ఇంటిని కూడా కూల్చివేశామని వాపోయారు. రెండు రేకులు ఓ పక్కనే వేసుకొని నివాసం ఉంటున్నామన్నారు. అధికారి చేసిన పొరపాటు కారణంగా తాము రోడ్డున పడ్డామని, తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి సరళను వివరణ కోరగా, ఒకే రకమైన పేర్లు ఉండటం వల్ల ఆన్‌లైన్‌లో పొరపాటు జరిగిందని వివరించారు. రెండో విడతలో వారికి ఇల్లును మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

**- ఇందిరమ్మ ఇళ్ల కొలతల్లో తేడావస్తే పైసలు రావు**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, బిల్లుల చెల్లింపులో ఎలాంటి అక్రమాలు, అవినీతి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ఇందుకోసం ఒక ప్రత్యేక యాప్ను తీసుకువచ్చింది. ఇంటి నిర్మాణానికి సిద్ధమయ్యేందుకు ముగ్గు పోసినప్పుడు, బేస్‌మెంట్, స్లాబు, గోడలు, ప్లాస్టరింగ్ పూర్తయిన తర్వాత ఇలా పలు దశల్లో ఆ యాప్ ద్వారా నిర్మాణం జరుగుతున్న సమయంలో ఇంటి ఫొటోలను తీసి అధికారులు యాప్లో అప్‌లోడ్ చేస్తారు. ముగ్గు పోసినప్పుడు తీసిన లొకేషన్‌కు, తర్వాత వివిధ దశలలో తీసిన లొకేషన్ మ్యాచ్ అయితేనే బిల్లులు వస్తాయని అధికారులు చెబుతున్నారు.

**- ఏఈలకు ఒక యాప్**

ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పర్యవేక్షణకు ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఒక యాప్ ఇవ్వగా, వారు ముగ్గు పోసిన ఇళ్లను ఇప్పటికే ఫొటో తీసి పంపిస్తున్నారు. సాంకేతికంగా ఇళ్లు నిర్ణీత కొలతల ప్రకారం నిర్మిస్తున్నారా? లేదా? అని 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉందా? లేదా? అనే అంశాలు ధృవీకరించేందుకు ఈ ఇళ్లకు సంబంధించిన ఏఈలకు ఒక యాప్ ఇచ్చారు.

**- నిర్ణీత కొలతలు లేకుంటే రిజక్ట్ చేసే అవకాశం**

ఏఈలు బేస్‌మెంట్ వరకు పూర్తయిన ఇళ్లను పరిశీలించి వాటి కొలతలు తీసుకుని సరిగా ఉంటేనే యాప్లో ఫొటో అప్‌లోడ్ చేస్తారు. డీఈలు సూపర్‌చెక్ చేసి వివరాలన్నీ సరిగా ఉంటే బిల్లుల చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. నిర్ణీత కొలతల ప్రకారం లేని ఇళ్లను నిరభ్యంతరంగా రిజక్ట్ చేస్తారు. లబ్ధిదారులు వివరాలను సరి చేసుకుంటే పునః పరిశీలనకు అవకాశం ఉంది.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

(మొదటి తరువాయి)

వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

(మొదటి తరువాయి)

రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు.

## కాంగ్రెస్ పాలనలో దోపిడీ కూడా పారదర్శకమే

(మొదటి తరువాయి)

ఎవరి చెవులల్ల పూలు పెడ్తున్నరు? అని ప్రశ్నించారు. మీరు 'కట్టర్' కాంగ్రెస్ ఆయనేమో బీజేపీ, మీరేమో పాలమూరు పులి బిడ్డ.. ఆయనేమో కడప బట్టమేక పిట్ట.. ష్ ష్ మీకు అమిత్ షా గారు చెప్పలేదు, మేము చూడ లేదు. పాపం రాహుల్ గాంధీ జీ..! అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కొడంగల్-నారాయణపేట రూ. 4000 కోట్ల ఎత్తిపోతలు-ఎక్సెస్ లూ బహిరంగమే.. వాటిని మెగా కృష్ణారెడ్డికి, రాఘవ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇవ్వడమూ పారదర్శకమే. 'ఉత్తమ' నీటిపారుదలలో రూ. 1500 కోట్ల ముత్యాల బ్రాంచ్ కాలువ ఆంధ్ర 'రాయల్ వెంకట్ రావు' చేజిక్కించుకోవడం బహిరంగమే. నల్గొండలో ఆఘమేఘాల మీద రూ. 400 కోట్ల రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ఖమ్మం శ్రీధర్ రెడ్డికి అప్పనంగా అప్పగింత పారదర్శకమే. కోదాడలో రూ. 5 కోట్ల రాజీవ్ లిఫ్ట్ లు రాత్రికి రాత్రి రూ. 50 కోట్లు కావడం సాధారణమే-బహిరంగమే. ఉదయ సముద్రం పారదర్శకమే.. అన్నీ కాంట్రాక్టులు కేవలం అగ్రవర్ణాల్లో సంపన్నులకే ఇవ్వాలనుకున్నపుడు, కామారెడ్డి-చేవెళ్ల డిక్లరేషన్లు ఎందుకు చేసింద్రు?? అని ఆర్ఎస్పీ నిలదీశారు. అంటే తెలంగాణ బహుజనులు ఎప్పుడూ కల్లు-బర్రె-గొర్రె-బియ్యం-రాయి-జైలు-బెయిలు-బేడీ-బీడీ-డప్పు-చెప్పుల చుట్టే తిరగాల్నా? తెలంగాణ బహుజనులు మీ లాగా కాంట్రాక్టులకు అర్హులు కానే కారా? అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

**తేదీ: 2025 జూలై 25, వారము: శుక్రవారం**




ప్రాంతం: హైదరాబాద్, తెలంగాణ
మాసం- పక్షం
మాసం: శ్రావణమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
పాడ్యమి - జూలై 25 రాత్రి 12:41 నుంచి అదే రోజు సాయంత్రం 11:23 వరకు
ద్వితీయ - అదే రోజు 11:23 నుంచి జూలై 26 సాయంత్రం 10:42 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
ఉదయం 5:57 - సాయంత్రం 6:48
చంద్రోదయం - చంద్రాస్తమయం
ఉదయం 6:09 - సాయంత్రం 7:32
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:21- 5:09
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:56 - 12:48
అమృతకాలం: ఉదయం 9:46 - 11:19
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:46 - మధ్యాహ్నం 12:22
యమగండం: మధ్యాహ్నం 3:35 - 5:11
దుర్ముహూర్తం: ఉదయం 8:31-9:22, మధ్యాహ్నం 12:48 - 1:39
వర్జ్యం: ఉదయం 4:43 - 6:18

# ఉపాధి మార్గదర్శకుడు...
# మాజీ మంత్రి కేటీఆర్

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- షాద్ నగర్ ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు
- జానంపేట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు



**షాద్ నగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఉపాధి రంగానికి మార్గదర్శకులుగా నిలిచిన గొప్ప మేధావి, ఉపాధి సృష్టికర్త మాజీ మంత్రి కేటీఆర్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని సర్కార్ దవాఖాన ఆవరణలో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, స్వరాష్ట్రం సాధించుకున్న అనంతరం, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నో పరిశ్రమలకు పురుడు పోసి వేలాది మంది యువతకు ఉపాధిని కల్పించిన ఘనుడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలోనే హైదరాబాద్ ఐటీ రంగంలో మొదటి స్థానంలో నిలిచిందంటే అందుకు ప్రధానకారకులు కేటీఆర్ అనే విషయం ప్రతి ఐటీ నిపుణుడికి తెలుసని చెప్పారు. పార్టీ శ్రేణులను సైతం ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. కేటీఆర్ ఇలాంటి వ్యక్తి తెలంగాణ ప్రజలకు ఎంతో అవసరమని, ఆయన పనితీరు నేటితరం యువతకు, రాజకీయ నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఇందులో భాగంగానే సర్కారు దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. దవఖాన ఆవరణలో పార్టీ శ్రేణుల మధ్య కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జానంపేట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సోలిపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జన్మదిన కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శులు వీరేశం, రవి యాదవ్, సీనియర్ నాయకులు కడెంపెల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ, లక్ష్మీనరసింహా రెడ్డి, జిల్లెల వెంకటరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

- కప్పాటి పాండురంగా రెడ్డి



**హైదరాబాద్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరగనుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి వెల్లడించారు. గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వాదిని ఇటీవల తుంగతుర్తిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమం ప్రజల్లో ఆశావహతను నింపిందన్నారు. 7 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, దీనిపై ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. కొత్త కార్డుల మంజూరుతో పాటు, ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను జోడించడం ద్వారా పేద కుటుంబాలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ జోడింపుతో పెద్ద సంఖ్యలో ప్రజలు రేషన్ పథకాల లబ్ధిదారులుగా మారనున్నారు. రేషన్ కార్డుల పంపిణీని నిరంతర ప్రక్రియగా అభివర్ణించిన పాండురంగా రెడ్డి, కొత్త కార్డుల ద్వారా పేద ప్రజలకు 'ఆరు గ్యారంటీలు'లో భాగమైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్ వంటి పథకాల లబ్ధి అందనున్నదని వెల్లడించారు.

# తలసేమియా బాధితులకు 3 లక్షల సాయం అందచేసిన ఎమ్మెల్సీ




**షాద్ నగర్,జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తలసేమియా బాధితులకు 3 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్, మాజీ ఎంపీ మాలోతు కవిత అభినందనలు తెలిపారు. "సామాజిక సేవే నిజమైన జన్మదిన జరుపుకునే మార్గం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరిలో మానవత్వాన్ని పరచే చర్యగా అభివర్ణించారు.

**నవీన్ రెడ్డి మాట్లాడుతూ**
"ఉమ్మడి పాలమూరు జిల్లా తరపున ఈ ఆర్థిక సాయం అందజేయడం గౌరవంగా భావిస్తున్నాను. కేటీఆర్ రాష్ట్రానికి మార్గదర్శిగా నిలవాలి" అని పేర్కొన్నారు.

# పురుగు మందులపై రైతులకు అవగాహన



**ఎలిగేడు, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం కోర్టేవ అగ్రిసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో కలుపు మందులు, పురుగు మందులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్బీఎం సందీప్ రెడ్డి, టీబీఎం సంతోష్ కుమార్ పాల్గొని కొరియన్, నోవిక్సిడ్, నోవేలెక్టు వంటి మందుల వినియోగంతో సస్యరక్షణ, కలుపు నియంత్రణ, పెట్టుబడిలో తగ్గుదలపై వివరించారు.

## సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు మాతృమూర్తి కి ఏసీపి చిలుకూరి వెంకటేశ్వర్లు ఘన నివాళి





**మోత్కూర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు మాతృమూర్తి బొడ్డుపల్లి కిష్టమ్మ దశదినం సందర్భంగా మోత్కూర్ లో ఘనంగా నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిసిఎస్) చిలుకూరి వెంకటేశ్వర్లు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి నరసింహ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఎన్ చారి, కడారు నరసింహ రెడ్డి, జహంగీర్, ఐలయ్య, శోభన్ బాబు, బుర్ర శ్రీనివాస్, ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెసిడెంట్ జంగారెడ్డి పిసాటి, ఉప్పు సత్యనారాయణ, దయాసాగర్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు సూరారం శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టులు పైళ్ళ విటల్ రెడ్డి, పరమేష్, ఎర్ర యాకన్న, సీనియర్ జర్నలిస్ట్ జాషువా, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**నారాయణఖేడ్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో గురువారం సహాయ వ్యవసాయ అధికారి నూతన్ కుమార్ వ్యవసాయ క్షేత్రాలలో తిరుగుతు పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు వరి పంటకు ఏ విధంగా,ఎంత మోతాదులో ఎరువులు మరియు క్రిమిసంహారక మందులను వాడాలి అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేశం,ఏఈఓ కృష్ణవేణి,కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి,గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పొచామ్మ తల్లి బలరామండి ఊరేగింపు పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు





**జీడిమెట్ల, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరాం నగర్ లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా మన్నే నరేష్ ముదిరాజ్ మరియు వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన పోచమ్మ తల్లి పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మల్లేష్ యాదవ్ , ముకుందా రావు , తాటి రవి కుమార్ , డేవిడ్ మరియు బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎలిగేడులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఎలిగేడు, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నేతలు ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో కేకు కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం కోదండ రామాలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచులు రాచర్ల కొండయ్య, పెద్ది సమ్మయ్య, తంగేళ్ల స్వప్న కుమార్, బద్దం తిరుపతిరెడ్డి, కవ్వంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు, బిల్లుల చెల్లింపు పై డిమాండ్

▢ ఓపీఎస్ అమలు కోరిన తపస్




**ఇబ్రహీంపట్నం, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మండలంలోని పాఠశాలల్లో తపస్ సభ్యత్వ అభియాన్ రెండవ రోజు కార్యాచరణ సందర్భంగా జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ప్రభుత్వానికి పలుదిమాండ్లు చేశారు. సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను వెంటనే అమలు చేయాలని, పీఆర్సీ అమలుతోపాటు ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని ఆయన పుశ్కలంగా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దతిలో వేతనాలు చెల్లించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, ఐదు పెండింగ్ డిఏలతో పాటు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నదని పూజరి రమేశ పేర్కొన్నారు. తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉధృతంగా స్పందించి సంఘ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు వడ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉదారి నర్సింహా, కోశాధికారి రాము, తపస్ బాధ్యులు లలిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గురువారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంటేరు ప్రతాపరెడ్డి, కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డలకు "కేసీఆర్ కిట్లు"

▢ కేటీఆర్ జన్మదినాన శంభీపూర్ రాజు సేవా కార్యక్రమం



**శంభీపూర్, జూలై 24:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం కింద తల్లి–బిడ్డలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. శంభీపూర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు అయిన ఆయన సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఈ మానవీయ కార్యక్రమంలో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు విస్తరంగా పాల్గొన్నారు.

## గ్రానైట్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పొన్నం అజయ్



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రానైట్ లారీ డ్రైవర్ – క్లీనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోహెడ మండలం కుర్రెల్లా గ్రామానికి చెందిన పొన్నం అజయ్ ఎన్నికయ్యారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల్లో ఎనుముల ఎల్లయ్య (ఉపాధ్యక్షుడు), మల్లేశం గౌడ్ (ప్రధాన కార్యదర్శి), ప్రసాద్ (కోశాధికారి), కరుణాకర్ (సంయుక్త కార్యదర్శి) తదితరులు ఎన్నికయ్యారు. సభలో వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి నిబద్ధంగా పనిచేస్తామని, సభ్యులకు కష్టకాలంలో పూర్తి సహకారం అందించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు, నేతలు పాల్గొన్నారు.


# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ విమర్శలు

▢ ముస్లిం ఓబీసీల చేరిక వల్ల మోసం జరుగుతోంది: పోరెడ్డి కిషోర్ రెడ్డి



**మెదక్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లో 10 శాతం ఓబీసీ ముస్లింలను చేర్చడం ద్వారా అసలు బీసీ సామాజిక వర్గాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇదే సందర్భంలో గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఉండగా, ఇప్పుడు దాన్ని 10 శాతం వరకు పెంచడం 150 శాతం వాటాను వారికి పెంచినట్లేనని వివరించారు. దీంతో అసలైన బీసీలకు ఇచ్చే వాటా 28 శాతం నుండి కేవలం 32 శాతానికి మాత్రమే పెరిగిందని, ఇది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పే 42 శాతం దూరంగా ఉందన్నారు. ఈ రిజర్వేషన్ వ్యవస్థ బీసీలకు సంబంధించిందా లేక ముస్లిం ఓబీసీలకే ప్రత్యేకంగా రూపొందించిందా అన్న సందిగ్ధత ప్రజల్లో పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై కూడా విమర్శలు గుప్పించిన ఆయన, "బీసీ నాయకుడికి జాతీయ అధ్యక్ష పదవి ఇచ్చామంటూ గొప్పలు చెప్పే కాంగ్రెస్ ఇప్పటివరకు ఒక్క బీసీ నాయకుని ముఖ్యమంత్రిగా సిఫార్సు చేశిందా?" అంటూ ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉందంటున్న రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్లో బీసీ మంత్రుల సంఖ్య ఎంత అని ప్రశ్నిస్తూ వాస్తవాలపై ప్రజలు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో గడ్డం శ్రీనివాస్, శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, రాగి రాములు, సుభాష్ గౌడ్, మధుసూదన్, రాముల నాయక్, రంజిత్ రెడ్డి, ప్రభాకర్, రాజేందర్, కల్కి నాగరాజు, సుంకోజు రాజు, మధు, ఆంజనేయులు, లోకేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నగారా మోగనుంది... తస్మాత్ జాగ్రత్త!





▢ఏలూరి రఘుమరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి



ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పెద్ద పండుగలా వస్తుంటాయి. ఓటుతో మార్పును నెరవేర్చే శక్తి ప్రజల చేతిలోనే ఉంటుంది. ఇటీవల కాలంలో యువత రాజకీయాల పట్ల చూపిస్తున్న ఆసక్తి ఆశాజనకమైంది. గ్రామ స్థాయిలో నుంచే దేశాభివృద్ధికి పునాది వేసే కార్యక్రమాల్లో పాల్గొంటూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటున్నారు. ఇది దేశ భవిష్యత్తుకు మంచి సూచకం. అయితే మరోవైపు రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న యువతకు కొన్ని కీలక హెచ్చరికలు అవసరం. నేడు ఎన్నికలు డబ్బు, ప్రలోభాల ఆధారంగా జరిగే సన్నివేశాలుగా మారిపోయాయి. స్వచ్ఛత, సేవా తపనపై కాకుండా నోట్ల బండ్లపై ఆధారపడే పరిస్థితులు ఎక్కువవుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకోవాలంటే ఖర్చు తప్పదనే మాయా భ్రమలో యువ నాయకులు తమ భవిష్యత్తును తారుమారు చేసుకుంటున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుండి వచ్చి రాజకీయాల్లో అవకాశాలు వెతుక్కుంటున్న వారు అప్పుల ఊబిలో పడి బుద్ధిమంటలయ్యే ప్రమాదం ఉంది. తమ గ్రామ అభివృద్ధికి గతంలో చేసిన సేవా కార్యక్రమాలను, ఆలోచనల్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే నిజమైన ప్రచారం. ఒకసారి అవకాశం రాకపోతే ఇంకోసారి వస్తుంది. కానీ అప్పులు చేసి అవకాశాన్ని వెతకడం పొరపాటు. ఇప్పటిదాకా ప్రభుత్వ ఉద్యోగాలకు విద్యార్హతలు తప్పనిసరి. కానీ ప్రభుత్వాన్ని నడిపే నేతలకు మాత్రం అలాంటివి అవసరం లేకపోవడం విచారకరం. ఈ పరిస్థితి మారాలి. ప్రజలకు మార్గనిర్దేశం చేసే నాయకులు విద్య, అర్హత, చైతన్యం కలిగినవారే కావాలి. మారుతున్న యుగానికి అనుగుణంగా రాజకీయాల్లో కూడా మార్పు అవసరం. నాయకత్వం అంటే పదవిలోకి రావడం కాదు, సేవలో నిలవడం. యువత ఈ విషయాన్ని గుండెల్లో వేసుకుని, ధైర్యంగా ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యంలో మార్పు తెచ్చే శక్తి ఓటర్లలో ఉంది, దానిని అర్థం చేసుకునే సామర్థ్యం యువతలో ఉండాలి.

## హాస్టళ్లలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**ఆమనగల్లు, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, కందుకూర్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గీత గురువారం ఆమనగల్లు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలు, స్టోరేజ్ గదులు, డైనింగ్ హాల్, విద్యార్థుల గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించిన ఆహారం రుచి చూసి, నాణ్యతలో లోపాలు కనిపించడంతో బాధ్యతాధికారులను బహిరంగంగా హెచ్చరించారు. "ప్రభుత్వం హాస్టళ్లలో సకల సౌకర్యాలను కల్పిస్తోంది. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం" అని డాక్టర్ గీత పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన ఆరోగ్య పరిస్థితులు, శుభ్రత, ఆహార నాణ్యతపై విరామం లేకుండా శ్రద్ధ పెట్టాలని సూచించారు. తనిఖీలో ఆమనగల్లు వైద్యాధికారి మంజులాదేవి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు కేటీఆర్.

▢ మంఖల్ అంగన్వాడి కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు.




**తుక్కుగూడ జులై 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ మంకల్ గ్రామంలో.. కేటీఆర్ జన్మదిన వేడుకలు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది లావణ్య జగన్ మాట్లాడుతూ... ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న నాయకుడు, బంగారు తెలంగాణ ఆశయ సాధనలో తనదైన ముద్ర వేసి తండ్రికి తగ్గ తనయుడిగా భవిష్యత్తు తెలంగాణకు రథసారథి అయిన కల్వకుంట్ల తారక రామారావుకి మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె కేటీఆర్ నాయకత్వ పటిమను, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేటీఆర్ పాత్ర, ఆ తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణంలో ఆయన చూపిన దక్షత అభినందనీయమని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. యువతకు ఆదర్శప్రాయుడిగా, పరిపాలనలో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్న కేటీఆర్ కు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

## బెట్టింగ్ ఓ యువత కథ షార్ట్ ఫిలిం డైరెక్టర్ చౌదరి శివకుమార్ కు ఘన సన్మానం



మెట్ పల్లి జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్) చౌదరి శివకుమార్ ను సన్మానిస్తున్న పెయింటింగ్ సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్ , స్వీట్ తినిపిస్తున్న కోశాధికారి మాతంగి శ్రావణ్ జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణం కి చెందినలోకల్ టాలెంట్ మెట్ పల్లి బ్యానర్ పై నిర్మించిన బెట్టింగ్ ఒక యువత కథ షార్ట్ ఫిలిం యూట్యూబ్లో ప్రజాద రణ పొందుతున్న శుభసందర్భంగా బెట్టింగ్ ఓ యువత కథ షార్ట్ ఫిలిం డైరెక్టర్ చౌదరి శివకుమార్ ను మెట్ పల్లి పెయింటర్స్ పి ఓ పీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం సభ్యులతో కలిసి శాలువకప్పి సన్మానం చేశారు తమ తోటి పెయింటర్ సోదరుడు చౌదరి శివకుమార్ తీసిన సినిమా సక్సెస్ అయినందుకు సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా దర్శకుడు శివ చౌదరి మాట్లాడుతూ బెట్టింగ్ ఓ యువత కథ యూట్యూబ్ లో విడుదల చేసిన వెంటనే అత్యధిక ప్రజాదరణ పొందుతుందని అన్నారు. ఓ సందేశాత్మక చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని తెలియజేశారు. చిత్రంలో నటించి,తోడ్పాటు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్, ఉపాధ్యక్షుడు పొన్నాల ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి బిజినపల్లి మనోహర్, రైటర్ అంకమల్ల మహేష్, కార్యదర్శి కాతా వినయ్, జనగాం నరసింహులు, జనగాం సంపత్, మారంపల్లి రాజశేఖర్, సేలార్ ఖాన్, రాజయ్య, అబ్దుల్ వహీద్, అల్లాడి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల తొలగింపు పై బీఆర్ఎస్ విమర్శ



కుత్బుల్లాపూర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్‌లో వర్షం వల్ల రోడ్లు జలమయం అయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న సమయంలో, ఫ్లెక్సీల తొలగింపులో మాత్రమే శ్రద్ధ చూపిస్తున్న ప్రభుత్వం ప్రజా సమస్యలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ బీఆర్ఎస్ నేత పుప్పాల భాస్కర్ విమర్శలు గుప్పించారు. బల్దియా అధికారులు కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించేందుకు స్పెషల్ డ్యూటీ ఇవ్వడాన్ని ఆయన సిగ్గుచేటుగా అభివర్ణించారు. ప్రజా హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ, ప్రభుత్వ సిబ్బందిని కాంగ్రెస్ కు అనుకూలంగా మార్చుకోవడాన్ని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రుద్ర అశోక్, ముకుందరావు, రవికుమార్, బద్దం కిరణ్, డేవిడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే తొలిసారి పేదలకు సన్న బియ్యం

-ప్రజల్లోకి పథకం ప్రయోజనాలు తీసుకెళ్లాలి : బండి రమేష్



మూసాపేట్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్): "తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది" అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ అన్నారు. బుధవారం హిమదుర్గ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని రేషన్ డీలర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.రేషన్ పంపిణీలో సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గోధుమలు స్టాక్‌లో ఉన్నా పంపిణీ జరగడం లేదన్న అంశాలను కొంతమంది నాయకులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన రమేష్, వెంటనే రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు పథక ప్రయోజనాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సన్న బియ్యం" పథకంతో పేదల జీవితాల్లో భద్రత, గౌరవం కలిగిందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తోందని కొనియాడారు.రేషన్ షాపుల వద్ద సెలవుల బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను కూడా ప్రదర్శించాలన్నారు. సమయపాలనపై గట్టి చర్యలు తీసుకోవాలని డీలర్లకు సూచించారు.

# విద్యారంగంపై కసిరెడ్డి దృష్టి





- మైసిగండి పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్, విద్యార్థులకు నూతన వస్తువుల పంపిణీ

మైసిగండి, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్): విద్యార్థుల సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మైసిగండి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన ఆయన, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ డ్రెస్, ట్రంక్ బాక్స్‌ను విద్యార్థులకు అందజేశారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే "చదువును ఇష్టంగా స్వీకరిస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగవచ్చు. తండ్రి దండులకు, పాఠశాలకు, ఉపాధ్యాయుని దిక్కు పట్టే పేరు తెచ్చే బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉంది" అని వివరించారు.ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పథకాలలో విద్యారంగానికి ప్రాధాన్యం దక్కిందని, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం, మెస్ చార్జీలు 40 శాతం పెంచి పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు అందించే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. SSC పరీక్షల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉండటంపై ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం వసతి గృహంలో రూ.2.70 కోట్లు ఖర్చుతో జరుగుతున్న అదనపు గదులు, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, నాణ్యతతో పనులు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిల్లా శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు మైక్ సెట్, క్రీడా సామాగ్రిని అందించేందుకు టీపీసీసీ నేత ఆయిల్లా హామీ ఇచ్చారు.

## ఎరువుల దుకాణాలలో అధికారుల తనిఖీ

- యూరియా వినియోగంపై సూచనలు



ఎలిగేడు, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలంలోని సహకార సంఘాల ఆధ్వర్యంలో ఉన్న ఎరువుల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు యూరియాను పంట అవసరాలకు అనుగుణంగా తీసుకోవాలని, ఒకేసారి ఎక్కువగా కొనుగోలు చేయవద్దని సూచించారు.యూరియా బదులు నానో యూరియాను ద్రవ రూపంలో పిచికారి చేయడం వల్ల మొలకలకు తక్కువ పరిమాణంలో అధిక ప్రయోజనం అందుతుందన్నారు. ప్రస్తుతం మండలంలోని వివిధ దుకాణాల్లో మొత్తం 4200 యూరియా బ్యాగులు స్టాక్‌గా ఉన్నాయని పేర్కొన్నారు.

## మహేశ్వరం మండలంలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం



మహేశ్వరం,జులై 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు టీ.యదేశ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశం మహేశ్వరం మండల కేంద్రంలో గురువారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు,జిల్లా కన్వీనర్ అందెల శ్రీరాములు హాజరయ్యారు.జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ మాట్లాడుతూ,ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమర్పణతో పనిచేయాలి. ఎలాంటి రిజర్వేషన్ వచ్చినా అన్ని వర్గాల్లోనూ బీజేపీ బలోపేతం జరగాలి.సర్పంచ్‌లు,ఎంపీటీసీ,జడ్పీటీసీ,వార్డు మెంబర్లు అందరూ సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర ముఖ్యులు:మండల ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్.కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి.మండల ఎన్నికల కన్వీనర్ అనంతయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్,బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్,దళిత మోర్చా రాష్ట్ర ప్రతినిధి మనోహర్,దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంత్రి ముత్యం,గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్,గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్,కిసాన్ మోర్చా జిల్లా ప్రతినిధి యాదయ్య,నందిశ్వర్,మండలానికి చెందిన బీజేపీ మాజీ ప్రజా ప్రతినిధులు,బీజేవైఎం నాయకులు,బూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేటిఆర్ జన్మదినం సందర్భంగా రెయిన్ కవర్స్ పంపిణీ చేసిన రవీందర్ యాదవ్

జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్): శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల గుడిసెలలో నివసిస్తు వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న పేదలకు తనవంతు సహాయంగా రెయిన్ కవర్స్ పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

# ఉపాధ్యాయ సమస్యలపై యు.ఎస్.పి.ఎఫ్.సి వినతి



**ఎలిగేడు, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కోరుతూ యు.ఎస్.పి.ఎఫ్.సి నేతలు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. బదలీలు, పదోన్నతులు, టీచర్ పోస్టుల భర్తీ, జీఓ No.25 సవరణ, పెండింగ్ బిల్లులు, పెన్షన్ బెనిఫిట్స్ విడుదలపై యు.ఎస్.పి.ఎఫ్.సి నాయకులు తమ డిమాండ్లు విన్నవించారు. కార్యక్రమంలో యు.ఎస్.పి.ఎఫ్.సి నాయకులు కే కుమార్, స్వామి, సంతోష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

# కందుకూర్‌లో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం



**కందుకూర్,జులై 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలంలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని మండల బీజేపీ అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తంగా ఏర్పాటు చేశారు. సభలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు,బీజేపీ జిల్లా కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు,రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి,మండల ప్రబారి తూళ్ల వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,మండల ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్,బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రైతులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

- రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**కేశంపేట్,జూలై 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలో రైతుల ఇబ్బందులు.కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులు పంటలు వేసుకుని సరియైన సమయానికి యూరియా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫెర్టిలైజర్ షాపుల దగ్గర బారులు తీరిన రైతులను చూస్తుంటే ఎంతో బాధగా కనిపిస్తుంది.కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా కనిపిస్తుంది ఇకనైనా రైతుల బాధను తెలుసుకుని వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన రైతులతో రాస్తారోకోలు నిర్వహించడం కూడా జరుగుతుందని హెచ్చరిస్తున్నాం.

# అక్రమ అరెస్టులపై యుఎస్ఎఫ్ఐ నిరసన




**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యా సమస్యలు, స్కాలర్షిప్ & ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలపై పోరాటాన్ని కొనసాగిస్తామన్న భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నాయకత్వాన్ని 23 జిల్లాల్లో ముందస్తుగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, కరీంనగర్ గీతా భవన్ చౌరస్తా వద్ద విద్యార్థులు మోకాళ్లపై కూర్చొని, కళ్ల గంతలు కట్టి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్వపూర్వకంగా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తోందని జిల్లా కార్యదర్శి సంద గణేష్ విమర్శించారు.

# మా ఇళ్లలో ఐటీ సోదాలు నిజం కాదు.. అది తప్పుడు ప్రచారం

- మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి



**హైదరాబాద్,జులై 24 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మాజీ మంత్రి మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి, కోడలు ప్రీతిరెడ్డి ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని మల్లారెడ్డి విశ్వవిద్యా పీఠ్ వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డి చెప్పారు. 2022లో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ పీజీ సీట్ల విషయంలో తమ కళాశాలపై వేసిన కేసుకు సంబంధించి వరంగల్ పోలీసులు వచ్చారని, విచారణలో భాగంగా నోటీస్ ఇచ్చారని ఆమె తెలిపారు. ఉదయం 6 గంటలకు పోలీసులు రావడంతో ఐటీ అధికారులు వచ్చినట్లు ప్రచారం జరిగిందని, కానీ అది నిజం కాదని ప్రీతిరెడ్డి చెప్పారు. తమ యూనివర్సిటీలో అడ్మిషన్స్ అన్ని సక్రమంగా జరిగాయని, ఎప్పుడు కూడా విద్యార్థుల విషయంలో అవకతవకలు జరగకుండా చూడటంలో మల్లారెడ్డి యూనివర్సిటీ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో.. కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కేకు కటింగ్




**మీర్పేట్ జులై 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మీర్పేట్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తెలంగాణ రథసారథి ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు ( కేటీఆర్) జన్మదిన సందర్భంగా ,బి.ఆర్.ఎస్.వి. నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అలాగే "గిఫ్ట్ ఏ స్మైల్ " పేరుతో గవర్నమెంట్ స్కూల్ లో పిల్లలకి క్రీడా సామగ్రి (కరొమ్ బోర్డ్స్,బ్యాడ్మింటన్ షెటిల్స్ ఎత్చ్) బి ఆర్ ఎస్ వి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేర్ రామన్, నవీన్ గౌడ్,చింటు నేత,పల్స కిరణ్ గణేష్ గౌడ్ ,పండు, చింటు గౌడ్,పొన్న ప్రశాంత్, అంజి,సాయి ,కడ్తాల్ జగన్,ఏర్కల్ సన్నీ గౌడ్,కాసుల అనిల్,తదితురులు పాల్గొనడం జరిగింది.

# 26 న జరిగే సగర రాజకీయ చైతన్య సదస్సు ను జయప్రదం చేయండి

- కల్వకుర్తి సగర సంఘం




**కల్వకుర్తి, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణం గాంధీనగర్ లో గల సగర కమ్యూనిటీ భవనం నందు అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... సగరులు రాజకీయంగా చైతన్యం కావాలని అని అన్నారు జిల్లా కమిటీ పిలుపు మేరకు శనివారం రోజు నాగర్ కర్నూల్ పట్టణంలో జె.ఏస్. గార్డెన్స్ నందు జరిగే సగర చైతన్య సదస్సుకు కల్వకుర్తి పట్టణ మండల పరిధిలోని గ్రామ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులు మరియు పోటీ చేయు అభ్యర్థులు మరియు సగర బంధువులు యువకులు పాల్గొని విజయవంతం చేయగలరని అని అన్నారు.సగరులు రాజకీయంగా ఎదగాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి పడకంటి రాజు సగర కల్వకుర్తి మండల అధ్యక్షులు వావిలాల సురేష్,పట్టణ అధ్యక్షులు రొట్టె రాజు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల హరికృష్ణ ,కోశాధికారి వావిలాల శ్రీనివాసులు ,పట్టణ కార్యదర్శి కల్లెపల్లి జంగయ్య, కోశాధికారి వావిలాల యాదగిరి,యువజన సంఘం కోశాధికారి మెరుగు అరుణ్ సాగర్,జిల్లా ఉపాధ్యక్షులు గంగాపురం తిరుపతయ్య , పట్టణ గౌరవ అధ్యక్షులు కలిగిరి బాలయ్య ,మెరుగు బుచ్చయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ కు 250 టన్నుల యూరియా విడుదల

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- ఎంపీ డీకే అరుణ సహకారంతో

మార్క్ ఫెడ్ అధికారులను కలుసుకున్న పాలమూరు విష్ణు





**షాద్ నగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గారి సూచన మేరకు తెలంగాణ మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుని కలిసి షాద్ నగర్ నియోజకవర్గంలో గల యూరియా కొరత గురించి ఆయన దృష్టికి తీసుకురాగా ఆ సమస్య గురించి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ తమతో మాట్లాడిన విషయం తెలిపి ఎంపీ సూచన మేరకు షాద్ నగర్ నియోజకవర్గంలో విరివిగా కురుస్తున్న వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని షాద్ నగర్ నియోజకవర్గ రైతులకు అదనంగా 250 టన్నుల యూరియా ఈరోజే తక్షణమే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్పందించిన పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు తెలంగాణ మార్క్ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుకు, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషాతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన ఎంపీకి షాద్ నగర్ నియోజకవర్గ రైతాంగం తరుపున పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ఆదమరిస్తే అంతే సంగతి





**నల్లబెల్లి,జులై 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో దండు మరియా నాగెల్లి సౌందర్య దండు సదయ్య లకు చెందిన నివాస గృహాల పైన స్తంభాల మధ్య ఉన్న కరెంట్ తీగలు ఇండ్లను అనుకునే స్థితిలో జారి వేలాడుతున్నాయి కరెంటు స్తంభాల మధ్య ఉన్న తీగలు క్రిందకు జారి వేలాడుతున్న విద్యుత్ తీగల కింద ఉన్న ఇండ్లలో నివసిస్తున్న దళిత పేద ప్రజలకు ఏదైనా ప్రమాదం జరగకముందే కరెంటు స్తంభాలకు మధ్య వేలాడుతున్న విద్యుత్ తీగలను బిగించి ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలతో భయాందోళనలో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఇండ్లలో జీవనం సాగిస్తున్నారు వర్షాల నేపథ్యంలో వైర్లను బిగించి అనంతరం ఇంటి పైనుండి కరెంటు వైర్లను తొలగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వారు మండల జిల్లా అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**నల్లబెల్లి,జులై 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
BRS వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మాత్యులు తెలంగాణ భవిష్యత్ కు సూచిక, వర్తమాన రాజకీయాలకు అతీతుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పుట్టినరోజు సంబరాలు నిర్వహించారు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బానోతూ సారంగపాణి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే విఫలం చెందిందని రాబోయే ప్రభుత్వం %దీ=వా% పార్టీ దే అన్నారు.. ఇందుకు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి బుద్ధి చెప్పాలన్నారు ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ తడాఖా చూపెట్టాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా అల్పాహార వితరణ



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగర మార్కెట్‌లోని వెంకటేశ్వర ఆలయంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కూరగాయలు అమ్మే వారికి అల్పాహార వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, పలువురు బీఆర్ఎస్ నేతలు, విద్యార్థి విభాగం, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు. నాయకులు కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి సీఎం అవ్వాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# వావిలాల రామాలయంలో సీతారాముల కళ్యాణం



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వావిలాల పల్లె రామాలయంలో పునర్వాసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. అనంతరం భక్తులకు ఉప్పుల అరుణ హన్మాండ్లు ఆధ్వర్యంలో తదియా రాదన ఏర్పాటైంది. కార్యక్రమంలో 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు, ఆలయ ప్రెసిడెంట్ మేచినేని అశోక్ రావు, బీవీ రావు, పద్మ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ కాపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోసేవ




**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆషాఢ అమావాస్యను పురస్కరించుకొని కోతిరాంపూర్ గీతా పెర్కమండ్ల దేవాలయంలో వాసవీ కాపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోపూజ, గోసేవ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ నేతృత్వంలో గోవులకు ఆకుకూరలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్, జిల్లా అనీష్ సహకారంతో సుమారు 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

# 33వ వార్డులో మొక్కల నాటుతో పర్యావరణ శుభ్రతపై చైతన్యం



**రామగుండం, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పర్యావరణ పరిరక్షణ కోసం రామగుండం 33వ డివిజన్‌లో "చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ, నాటే కార్యక్రమం నిర్వహించారు. దీనికి స్థానిక కార్పొరేటర్ దొంత శ్రీనివాస్, జమాత్ ఇస్లామియా హింద్ మహిళా విభాగం సమన్వయకర్త ఐషా సిద్దికా ఆధ్వర్యం వహించారు. బస్తీ మహిళలు, పిల్లలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకర వాతావరణం అందించాలనే సంకల్పంతో పాల్గొన్నారు. పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో మొక్కలు నాటుతూ సంరక్షణకు కృషి చేశారు. కార్యక్రమంలో నూర్జహాన్, నాజియా, ఆఫీఫా, సనోబర్ తదితరులు పాల్గొనగా, చిన్నారులు అధిక సంఖ్యలో హర్షాతిరేకంగా స్పందించారు. సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు వర్ధంతి వేడుకలు



**హుజురాబాద్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతిని సైదాపూర్ క్రాస్‌రోడ్ వద్ద ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్, తాత ఆశయాలపై కొనసాగి ప్రజల సేవలో నిబద్ధంగా ఉన్నానన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులు అర్పించారు. అన్నదానం ఏర్పాటు చేసి అభిమానులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

▫ ప్రణవ్



**హుజురాబాద్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహిళలకు ఆర్థిక సౌలభ్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పథకంపై హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వొడితల ప్రణవ్ ప్రశంసలు కురిపించారు. బస్ స్టాండ్ సందర్శన సందర్భంగా పలు సమస్యలు గుర్తించి, వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసి, ?6,800 కోట్ల చార్జీలు ఆదా చేసుకున్నారని వివరించారు. హుజురాబాద్ డిపో పరిధిలో ?53 కోట్ల ప్రయోజనం మహిళలకు లభించిందని తెలిపారు. దళిత బంధును బీఆర్ఎస్ ప్రభుత్వం వాయిదా వేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని పునరుద్ధరించిందని చెప్పారు. కౌశిక్ రెడ్డిపై విమర్శలు చేస్తూప్రస్తుత సమయానికంటే అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు నెరవేర్చలేకపోయారో ప్రశ్నించారు. ఇళ్ల పంపిణీలో స్వచ్ఛమైన విధానం పాటిస్తున్నామని, మొదటి విడతగా 3,500 ఇళ్లు అందజేశామని, రేషన్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ఉపశమనమిస్తున్నామని తెలిపారు. బీజేపీ ట్రాప్‌లో కౌశిక్ రెడ్డి చిక్కుకున్నారని ఆరోపించిన ప్రణవ్, రాబోయే స్థానిక ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# స్మార్ట్ సిటీ పనుల్లో నాణ్యత లోపాలు

▫ దొంతి గోపి



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తాజా వర్షాలతో 30వ డివిజన్ మారుతినగర్ ప్రాంతాలు జలదిగ్బంధనంగా మారిన ఘటనపై కాంగ్రెస్ నేత దొంతి గోపి తీవ్రంగా స్పందించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఉమ్మడి పాలనలో నాణ్యతలేని స్మార్ట్ సిటీ పనుల వల్లే ప్రజలు నరకం చూస్తున్నారని విమర్శించారు. ఓట్ల రాజకీయం కోసం విలువైన అభివృద్ధి పేరుతో కోట్లు ఖర్చుచేసినా, డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్‌లు, ఐలాండ్ నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడమే వరద ముప్పుకు మూలకారణమన్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్, అలుగునూరు, మంచిర్యాల చౌరస్తా, హౌసింగ్ బోర్డ్ ప్రాంతాల్లో ఇండ్లలోకి వరద నీరు చేరుతోందని, స్పష్టమైన ప్రణాళిక లేకపోవడాన్ని దుయ్యబట్టారు. ఇటీవలి భారీ వర్షాల తర్వాత 30వ డివిజన్ మారుతినగర్ పలు ప్రాంతాలను యువ నాయకుడు దొంతి గోపి, కాంగ్రెస్ యువజన నేత కొయ్యాడ వేణుతో కలిసి పరిశీలించారు. స్థానిక వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు తెలిపారు. గత 9 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్, వరదనీటి పథకాలు, శుద్ధి నీటి పంపిణీలో అప్రమత్తంగా వ్యవహరించలేదని గోపి ఆరోపించారు. ఈ దుస్థితికి కారణమైన బీఆర్ఎస్ –బీజేపీ నేతలను ప్రజలు నిలదీయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

▫ కలెక్టర్



**నల్లబెల్లి,జులై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా మండలంలో పర్యటించారు గుండ్ల పహాడ్, రుద్రగూడెం, బొల్లోనిపల్లె ప్రభుత్వ పాఠశాలల ను సందర్శించి. విద్యార్థుల అభ్యాసాన్ని పరిశీలించారు పాఠశాలల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు పిల్లల కు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను పౌష్టికాహారాన్ని అందించాలన్నారు పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఓపెన్ చేసి పరిశీలించారు మధ్యాహ్న భోజన పథకం లో మెనూ ప్రకారంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందడం తో పాటు నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు గుండ్ల పహాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరియా సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా వాడకం పై రైతులకు సూచనలు అందజేశారు యూరియా నిలువతో ఆరోగ్యానికి పంటలకు నష్టం వాటిల్లుతుందన్నారు భూ సాంద్రత తగ్గకుండా ఉండేందుకు ఎకరాకు ఒక బస్తా యూరియా వాడాలని రైతులకి సరిపడా న్యూరియా అందుబాటులో ఉందని ఎవరు ఆ ధైర్య పడకూడదని సూర్య ఎక్కువ నిలువలు ఉండకూడదని ఇంట్లో నిలువ చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని అదే కాకుండా మీడియా నత్రజని శాతం తగ్గిపోతుంది జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ,తహసిల్దార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి బి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు ,మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్, తదితరులు ఈ సందర్శన లో ఉన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్, మొక్కలు, మిఠాయిల పంపిణీ జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పలువురు మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మల్లపూర్ గురుకులలో మంత్రి తనిఖీ



**పెద్దపల్లి, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, టాయిలెట్లు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి బోర్ వెల్ మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్న మంత్రి, వర్షకాలంలో విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణకు 15 రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. డైనింగ్ హాల్ విస్తరణపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నం చేసిన రవికి ఎమ్మెల్యే సత్యం భరోసా

▫ మానవత్వం చాటిన ఎమ్మెల్యే సత్యం

**గంగాధర, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ భర్త తాళ్ల రవి అభివృద్ధి బిల్లులు రాక ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న రవిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి 4 లక్షల వైద్య ఖర్చులు పూర్తిగా భరిస్తూ మానవత్వం చాటించారు. పార్టీలకతీతంగా సహాయం అందించిన ఆయన చర్యపై రవికి సంబంధించిన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలి

▫ లక్ష్మారెడ్డి



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తరువాత జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల ఎన్నికల సన్నాహాక కమిటీ ఇన్‌ఛార్జి నరహరి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గత ఎంపీటీసీలు, సర్పంచ్‌ల వైఫల్యాలను ఎండగట్టాలని సూచించిన ఆయన, కేంద్ర సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రచారం జరపాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేదని, టీఆర్ఎస్ పాలనలో అవినీతిపై ప్రశ్నించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.సమావేశంలో మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర నేతలు, బీజేవైఎం ప్రతినిధులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రేపు...పోర్టు బ్లేయిర్ లో హ్యాపీ నివాస్ గౌతమి వ్యాల్యూ వ్యూ బ్రోచర్ విడుదల ...

**అండమాన్ అండ్ నికోబార్,జూలై 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రెస్టీజియస్ హ్యాపీ నివాస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన కొత్త వెంచర్ గౌతమి వ్యాలీ వ్యూ బ్రోచర్ ను ఈ నెల 26 న అండమాన్ నికోబార్ ఐలాండ్స్ రాజధాని పోర్ట్ బ్లేయిర్ లో విడుదల చేయనున్నారు. పోర్ట్ బ్లేయిర్ లోని శ్రీ విజయ పురం లో శనివారం సాయంత్రం 5.30 గంటలకు లెమన్ ట్రీ హొటల్లో కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో సూర్య డెవలపర్స్ (వైజాగ్) చైర్మన్ డి.సుబ్బారెడ్డి, గౌతమి గ్రూప్ (వైజాగ్) చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, సూర్య డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్కెటింగ్ (వైజాగ్) కె.ప్రకాష్ బాబు తదితరులు పాల్గొననున్నారనీ జి.రమేష్, మేనేజింగ్ డైరెక్టర్ హ్యాపీ నివాస్ శ్రీ విజయ పురం (అండమాన్ నికోబార్ దీవులు) తెలిపారు .

## ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ ఆగ్రహం

▫ విద్యా వసతుల వినియోగంపై సూచనలు



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అలుగునూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, కంప్యూటర్లు, డిజిటల్ పరికరాల వినియోగంపై సమీక్షించిన ఆమె పాఠశాలలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేయాలన్నారు.గ్రంథాలయం, డైనింగ్ హాల్, ల్యాబ్, కంప్యూటర్ గదులను వేరుగా ఉపయోగించాలంటూ ఆదేశించారు. ఖాళీ గదుల్లో అంగన్వాడీ, భవిత సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు యూనిఫామ్ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.


## ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా విద్యా సమీక్ష

▫ కలెక్టర్ పమేలా



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన విద్యాశాఖ సమీక్షలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల బ్యాగుల బరువు తగ్గించేందుకు గంగాధర తరహా విధానాన్ని అమలు చేయాలని, ఖాళీ గదుల్లో గ్రంథాలయాలు, ల్యాబ్స్, డైనింగ్ హాల్లు ఏర్పాటు చేయాలని సూచించారు.స్నేహిత, మాదకద్రవ్య నిరోధక కమిటీలు, ఇంగ్లీష్ క్లబ్ అమలు, విటమిన్ గార్డెన్ల అభివృద్ధి, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓపెన్ స్కూళ్లలో అడ్మిషన్లు, ముఖ గుర్తింపు హాజరు శాతం పెంపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైన్, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీలు వద్దిరాజు, బండి, దీవకొండలు...



**హైదరాబాద్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు,పార్థసారథి రెడ్డిలు ఢిల్లీ నుంచి గురువారం రాత్రి హైదరాబాద్ చేరుకుని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వీణవంక పోలీస్ స్టేషన్‌ను జిల్లా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశీలన, పోలీసు పరేడ్, వాహనాల వివరాలు, సీసీటీఎన్ఎస్ రికార్డులు, పరిష్కారానికి పెండింగ్ కేసుల సమీక్ష జరిపారు. స్టేషన్ అభివృద్ధిలో సీఈఐఆర్, ఐరాడ్, బాడీ కెమెరాలు వంటివి పూర్తిగా వినియోగించాలన్నారు.మండల పరిధిలో 10 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఆయన, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా, నూతన కానిస్టేబుళ్లకు శిక్షణ, గ్రామాల వారీగా బాధ్యతల కేటాయింపు వంటి కీలక ఆదేశాలు ఇచ్చారు.విద్యార్థులకు గొడుగుల పంపిణీ, స్టేషన్ ఆవరణలో మొక్కల నాటకం, ఎస్సై తిరుపతిని అభినందన వంటి సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## డీఈవోకు టీఎన్జీవోల ఘన సన్మానం



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా విద్యాధికారి చైతన్య జైనీని టీఎన్జీవో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యారంగ అభివృద్ధిపై ప్రశంసలు తెలిపారు.ఉద్యోగుల సమస్యలు, అభివృద్ధి అవకాశాలపై చర్చిస్తూ, అధికారులతో సమన్వయం చేసి ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కమాన్‌పూర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కమాన్‌పూర్ బస్టాండ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్, స్వీట్లు పంపిణీ చేసి, నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు.కేటీఆర్ నాయకత్వం యువతకు స్ఫూర్తి అని, ప్రజా సమస్యలపై ఆయన పోరాటం కొనసాగుతున్నదని నాయకులు అన్నారు. కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## గంగాధర కాంప్లెక్స్ మీటింగ్‌లో ప్రేరణానిచ్చిన విద్యాధికారి



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గంగాధర మండల కేంద్రంలో ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్‌లో జిల్లా విద్యాధికారి చైతన్య జైన్ పాల్గొన్నారు. "అనుకుంటే సాధించలేనిది ఏది లేదు" అని ప్రేరణానిచ్చిన ఆయన, చదువుతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పుస్తకాల భారాన్ని తగ్గించే ప్రయత్నాన్ని ప్రశంసించారు. గ్రంథాలయాల అభివృద్ధిపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. సమావేశంలో మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

▫ కలెక్టర్ హెచ్చరిక



**తిమ్మాపూర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిమ్మాపూర్ మండలం అలుగునూరులో శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్, రిజిస్టర్లు పరిశీలించిన ఆమె%ొ% సబ్సిడీ ఎరువులు దారి మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు ఇచ్చే పరిమాణాలను నమోదు చేయాలని, స్టాక్ బోర్డు, టోల్ ఫ్రీ నంబర్ ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. ఎరువుల వల్ల నేల నష్టాన్ని కేంద్రంగా తీసుకుని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

## ప్రతి పాఠశాలలో గ్రంథాలయం తప్పనిసరి

▫ కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ 45 నిమిషాల పఠన సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ టీచర్ల శిక్షణ సమావేశంలో కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడారు. పుస్తకాలు, వార్తాపత్రికలు, కథలు చదువడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యక్తులుగా ఎదగగలరని వ్యాఖ్యానించారు. విద్యార్థి ప్రగతిపై తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని, ప్రాథమిక స్థాయి నుంచే విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సమావేశంలో మండల విద్యాధికారి వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి

▫ వికలాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీ



**జగిత్యాల, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ధర్మపురి మండలంలోని జైన గ్రామ పర్యటనలో ఇద్దరు వికలాంగులు – నరేష్, సుధాకర్ – కోరిన ట్రైసైకిల్స్‌ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం స్వయంగా అందించారు.ఆ రోజు హామీ ఇచ్చినట్లే మాట నిలబెట్టుకున్న మంత్రి, "ఒక్క మాట ఇచ్చి చేతల్లో పెట్టడమే ప్రజాసేవ" అని వ్యాఖ్యానించారు. అలాగే నిబంధనల ప్రకారం ఇంద్రమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం



శంకరపట్నం, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
శంకరపట్నం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ స్థానిక ఎన్నికల సన్నాహక కార్యశాలలో మండల ఎన్నికల ఇన్‌ఛార్జి గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సహా గ్రామాభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు.వైకుంఠధామాలు, నర్సరీలు, CC రోడ్లు, పంచాయతీ వసతులు లాంటి మౌలిక వ్యవస్థల నిర్మాణానికి కేంద్రమే వెనుకమని చెప్పారు. కాంగ్రెస్ నేతలు అధికార దర్పంతో ప్రవర్తిస్తుండగా, అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర శూన్యమని విమర్శించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను బొందపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, బీజేపీ శ్రేణులు పూర్తిగా అలర్ట్‌గా ఉండాలని సూచించారు.సభలో బీజేపీ నేతలు అలివేలు సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, జంగ జైపాల్, దొంగల రాముడు, మండల కార్యవర్గం, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనిత క్లబ్ తరపున మున్సిపల్ కార్మికురాలికి నిత్యావసరాల పంపిణీ




కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
వనిత క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికురాలికి 15 రోజుల నిత్యావసరాల వస్తువులు పంపిణీ చేశారు. మానవీయతతో నిండి, సహనభావం చెబుతున్న ఈ చర్యకు ప్రజల ప్రశంసలు లభించాయి.కార్యక్రమంలో కాపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, ఉపాధ్యక్షుడు సుద్దాల వెంకటేష్, వనిత క్లబ్ ఉపాధ్యక్షురాలు వంగల రజిత, కోశాధికారి కౌసల్య పాల్గొన్నారు.

## అమావాస్య అన్న ప్రసాద వితరణ





మేడ్చల్,జూలై 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ X రోడ్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ అన్నదాత పెద్ది నిఖిల్ గుప్తా మౌనిక ఆధ్వర్యంలో అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీ 3 న్యూస్ చైర్మన్ , వైశ్య వికాస వేదిక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త హాజరై ప్రారంభించారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి మరియు పడకంటి కమలమ్మ కు ఈనెల పించిని నాలుగురికి 1000 రూపాయలు చొప్పున నాల్గురికి అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త,ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త,కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్తా,కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపాధి చెక్కుల పంపిణీ

▫ మంత్రి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో ఆరుగురు దివ్యాంగ లబ్ధిదారులకు 50 వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. "దివ్యాంగుల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి అర్హునికి పథకం వర్తించేందుకు చర్యలు తీసుకుంటాం," అని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీలోని తల్కటోర లో కాంగ్రెస్ ఓబీసీల సమావేశం..

▫ శంభుల శ్రీకాంత్ కు మంత్రి ఆహ్వానం...

హైదరాబాద్,జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఢిల్లీలోని తల్కటోర లో కాంగ్రెస్ ఓబీసీల సమావేశం ఈనెల 25 శుక్రవారం ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆయన బీసీ నాయకులు అందరికీ ఆహ్వాన లేఖలను పంపారు. అందులో భాగంగా పిసిసి శంభుల శ్రీకాంత్ కు మంత్రి ఆహ్వానం లేఖను పంపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఉన్నత స్థాయి పౌర సేవకులు మీడియా అధికారులు మరియు కార్పొరేటర్ రంగం వంటి భారతదేశ అధికార నిర్మాణంలో ఓ బీసీలు లేకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ పదేపదే ఎత్తి చూపారు. మహాత్మా గాంధీ మహాత్మ పూలే నెహ్రూజీ మరియు కలలను సహకారం చేసుకోవాలంటే అత్యున్నత అధికార స్థానాల్లో బాబాసాహెబ్ ఓబీసీ వర్గాల కలలను సాకారం చేసుకోవాలంటే ఓ బి సి వర్గాల ఉనికి అవసరమని రాహుల్ గాంధీకి గట్టి విశ్వాసమని వెనకాలిన వర్గాల సామాజిక విద్యా మరియు హార్దిక అభ్యున్నతి కోసం పోరాడి పోరాడాల్సిన అవసరం ఉందని, దీనికోసం బలమైన శక్తివంతమైన ఓబిసి ఉద్యమ అవసరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సమావేశంలో ఎఐసిసి జాతీయ అధ్యక్షులు కరిగే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకానున్నట్లు ఆ లేఖలో పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు

ముంబయి,జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

## మహిళా ఆరోగ్య శిక్షణపై దృష్టి

▫ జిల్లాకు ప్రథమ స్థానం లక్ష్యం



కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలకు పునఃశ్చరణ శిక్షణ నిర్వహించారు. ఫీవర్ సర్వే, క్యాన్సర్ స్క్రీనింగ్, రక్త పరీక్షలు, హెల్త్ క్యాంపులపై అవగాహన కల్పించారు.పిఓ ఎంసిహెచ్ డా. సనా జవేరియా గర్భవతుల ఆరోగ్యంపై సూచనలు చేశారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లా ప్రథమ స్థానానికి చేరాలన్నది అధికారుల లక్ష్యమన్నారు.

## ఓటర్ జాబితాలపై సమీక్ష


▫ బూత్ పునర్వ్యవస్థీకరణపై కీలక నిర్ణయం



కరీంనగర్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఎన్నికల ప్రధాన అధికారి హైదరాబాద్ సూచనల మేరకు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ ఆధ్వర్యంలో ఓటర్ జాబితాల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.1200 మందికి మించిన ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌లను గుర్తించి, తక్కువ ఓటర్లున్న బూత్‌లతో కలిపే దిశగా చర్చించారు. అవసరమైతే కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి, డబుల్ ఓటర్లను గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.బూత్ లెవల్ అధికారులకు ఫారాల నింపడం, మరణించినవారి తొలగింపు, సవరించిన వివరాల సరిచూడు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి మడుపు మోహన్, టీడీపీ నుండి కల్యడపు ఆగయ్యా, బీఆర్ఎస్ నుండి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ నుండి నాంపల్లి శ్రీనివాస్, భారతీయ సమాజ పార్టీ నుండి సిరిసిల్ల అంజయ్య, సీపీఎం నుండి వాసుదేవ రెడ్డి హాజరయ్యారు.

## కొత్త ఉప రాష్ట్రపతి పదవీ కాలం ఐదేండ్లు

గరిష్ఠంగా 60 రోజుల్లో నియామకం




హైదరాబాద్, జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
పదవిలో ఉండగా ఉప రాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఆయన్ని తొలగించినా సాధ్యమైనంత త్వరగా అంటే గరిష్ఠంగా 60 రోజుల్లో తదుపరి ఉప రాష్ట్రపతిని నియమించాలని రాజ్యాంగంలోని 68వ అధికరణంలోని క్లాజ్ 2 పేర్కొంటున్నది. ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన వ్యక్తి మిగిలిన కాలానికి కాకుండా పదవిని చేపట్టిన రోజు నుంచి మొత్తం ఐదేండ్లు ఆ పదవిలో కొనసాగుతారు.ఉప రాష్ట్రపతిని పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకొంటుంది.పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రస్తుతం ఉన్న 782 మంది సభ్యులు ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. కనీసం 392 మంది సభ్యుల మద్దతు కలిగిన అభ్యర్థి ఉప రాష్ట్రపతిగా ఎన్నికవుతారు. ఉభయ సభల్లో ఎన్డీఏకు ప్రస్తుతం 426 మంది ఎంపీల బలం ఉన్నది. ఇండియా కూటమికి 312 మంది సభ్యుల బలం ఉన్నది.

## హిమాచల్ లోయలో పడిన బస్సు..


అయిదుగురు మృతి, 20 మందికి గాయాలు



న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో 24 7 2025 ఉదయం బస్సు ప్రమాదం జరిగింది. హెచ్‌ఆర్టీసీకి చెందిన బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో అయిదుగురు మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది. సర్కాఘాట్ నుంచి దుర్గాపూర్‌కు ఆ బస్సు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. సర్కాఘాట్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగినట్లు మండి ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అయిదుగురు మృతిచెందారు. గాయపడ్డవారిని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్రిటికల్‌గా ఉన్న ప్యాసింజెర్లను బిలాస్‌పూర్ ఎయిమ్స్‌కు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలను ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్నది. అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధితుల సంఖ్యను వెల్లడించనున్నట్లు ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు.

## మైనర్‌గా ఉన్నప్పుడు రేప్.. 53 ఏండ్ల వయసులో జువెనైల్ బోర్డ్‌కు

న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):
రాజస్థాన్ అజ్మీర్ జిల్లాలో 1988లో ఓ బాలికపై జరిగిన రేప్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ కేసులో దోషి.. సంఘటన జరిగిన నాడు మైనర్. ఇప్పుడు అతడికి 53 ఏండ్లు వచ్చాయి. అయినా.. 53 ఏండ్ల వయసులో అతడికి ఎలాంటి శిక్ష విధించాలన్నది జువెనైల్ జస్టిస్ బోర్డ్ నిర్ణయిస్తుందని, గరిష్టంగా 3 ఏండ్లపాటు అతడ్ని స్పెషల్ హోమ్ కు పంపవచ్చునని ధర్మాసనం తాజాగా తేల్చింది.దోషి ఇన్నేండ్ల తర్వాత తాను మైనర్ అనే కారణాన్ని చూపుతూ జైలు శిక్ష నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడన్న రాజస్థాన్ ప్రభుత్వ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.



# సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపులు





## మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు పాకిస్థాన్ కుట్ర
## ఆరు పాక్ డ్రోన్‌లను కూల్చేసిన భారత్



**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్ లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు పాకిస్థాన్ కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్ల ను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. వాటి నుంచి మూడు తుపాకులు, మ్యాగజీన్లతోపాటు ఒక కిలో హెరాయిన్‌ను బీఎస్ఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది. మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

## వివాహేతర సంబంధాల్లో ఆరో స్థానంలో భారత్..

### ఆష్లే మాడిసన్ నివేదిక వెల్లడి



**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వివాహేతర సంబంధాల్లో భారత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిందని గ్లోబల్ డేటింగ్ ప్లాట్‌ఫామ్ అష్లే మాడిసన్ తాజా నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం ఈ విషయంలో మెట్రో నగరాలను చిన్న నగరాలు అధిగమించాయి.

## రాహుల్ గాంధీకి ఊరట.. పరువు నష్టం కేసులో బెయిల్



**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కోర్టులో ఊరట దక్కింది. పరువు నష్టం కేసులో ఆయనకు నాసిక్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. హిందుత్వ సిద్ధాంకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో బెయిల్ మంజూరు చేస్తూ నాసిక్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా రాహుల్ గాంధీ వీడియో లింక్ ద్వారా అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆర్ సీ నర్వాడియా ఎదుట హాజరై తాను నిర్దోషినని తెలిపారు. రూ.15వేల బాండ్‌ను సమర్పించడంతో బెయిల్ మంజూరు చేసిందని న్యాయవాదులు తెలిపారు. 2022 నవంబర్ భారత్ జోడోయాత్ర సందర్భంగా హింగోలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సావర్కర్ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని దేవేంద్ర భూటాడా ఆరోపించారు. రాహుల్ ప్రసంగం పిటిషన్ ఆరాధ్యదైవం, స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని పిటిషన్‌లో ఆరోపించారు.

## ఎడారి దేశంలో ఇసుక కొరత!

### ఇతర దేశాల నుంచి సౌదీ అరేబియా దిగుమతి



**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వినడానికి వింతగా ఉంటుంది కానీ ఎడారి దేశమైన సౌదీ అరేబియా ఇసుకను దిగుమతి చేసుకుంటున్నది. విజన్ 2030 ప్రాజెక్టుల నిర్మాణానికి దేశంలోని ఇసుక తగినది కాకపోవడంతో, నాణ్యమైన ఇసుకను ఆస్ట్రేలియా, చైనా, బెల్జియంల నుంచి రప్పిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా భవన నిర్మాణాలకు అత్యంత నాణ్యమైన ఇసుక దొరకడం కష్టంగా మారుతున్నది. అందుకే ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఎడారిలో కనుచూపు మేరకు ఇసుక ఉంటుంది. అనేక సంవత్సరాల నుంచి గాలి వల్ల ఒరుసుకుపోవడంతో ఇక్కడి ఇసుక రేణువులు గుండ్రంగా, సున్నితంగా ఉంటాయి. కాబట్టి ఈ ఇసుకను సిమెంట్‌తో కలిపి భవన నిర్మాణాలకు ఉపయోగించడం సాధ్యం కాదు. నదులు, సరస్సులు, సముద్ర తీరాల్లో ఉండే గరుకు ఇసుకను మాత్రమే భవన నిర్మాణాలకు ఉపయోగించవచ్చు. అందుకే యూఏఈ, ఖతార్ కూడా ఇసుకను దిగుమతి చేసుకుంటున్నాయి. అత్యంత ఎత్తయిన భవనాలు, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి నాణ్యమైన ఇసుక అవసరం.

## నాలుగో రోజూ అదే రభస..

### బీహార్‌లో ఓటరు జాబితా సవరణపై విపక్షాల నిరసన



**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పార్లమెంట్ ఉభయ సభలలో గురువారం నాలుగవ రోజు కూడా గందరగోళ వాతావరణం కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తూ విపక్షాలు నినాదాలు చేయడంతో రభస ఏర్పడి సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. లోక్‌సభ సమావేశమైన వెంటనే విపక్ష సభ్యులు ప్లకార్డులు చేత ధరించి ముందుకు దూసుకువచ్చారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. అనంతరం సభ తిరిగి ప్రారంభమైన తర్వాత స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణ ప్రసాద్ గోవా అసెంబ్లీలో ఎస్టీల రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లుపై చర్చించాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఎస్టీ జనాభాకు మేలు చేసే బిల్లుపై చర్చకు ఎందుకు అనుమతించడం లేదని న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ విపక్ష సభ్యులను ప్రశ్నించారు. అయితే విపక్ష సభ్యులు తమ నిరసనలు కొనసాగించడంతో సభ శుక్రవారం ఉదయం 11 గంటలకు వాయిదా పడింది. అంతకుముందు స్పీకర్ ఓం బిర్లా సభలో మాట్లాడుతూ నినాదాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం సభకు గౌరవం కాదని పదేపదే తెలిపారు.

**రాజ్యసభలో**

బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఉపసంహరించాలని డిమాండు చేస్తూ విపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో గురువారం మధ్యాహ్నం వాయిదా అనంతరం పునఃప్రారంభమైన రాజ్యసభ శుక్రవారానికి వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన వెంటనే అధ్యక్ష స్థానంలో ఉన్న భువనేశ్వర్ కలిత సముద్ర మార్గాన సరకుల రవాణా బిల్లును చర్చ కోసం సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా విపక్ష సభ్యులు తమ నిరసనలను కొనసాగిస్తూ బిల్లుపై మాట్లాడుతున్న ఎంపీ సమీపానికి చేరుకుని నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. సర్ ప్రక్రియపై పార్లమెంట్ బయట విపక్షాలు ప్లకార్డులు ప్రదర్శించాయి.

## పాక్, ఐఎస్ఐతో సంబంధాలు.

### అరెస్టైన అల్‌ఖైదా ఉగ్రవాదుల కేసులో కీలక విషయాలు వెల్లడి




**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నలుగురు అల్‌ఖైదా ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో తాజాగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. అరెస్టైన నలుగురు ఉగ్రవాదులు పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఎస్‌తో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో కీలక సమాచారాన్ని పాక్‌కు చేరవేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. నిందితులు ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా, ఇస్లామాబాద్ సైనిక ఆపరేషన్‌కు కోడ్‌నేమ్ అయిన ఆపరేషన్ బన్యన్ అన్ మార్సూస్‌కు అనుకూలంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో టెర్రర్ మాడ్యూల్ చాలా చురుగ్గా వ్యవహరించిందని సదరు వర్గాలు తెలిపాయి.

**భారీ ఉగ్రకుట్ర భగ్నం..**

అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్ కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీ లో, మరొకరిని నోయిడా లో బుధవారం అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెఫుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

## బీఎస్-6 వాహనాలనూ నిషేధిస్తారా..?

### -ఈ నెల 28న సుప్రీంకోర్టు కీలక విచారణ



**న్యూఢిల్లీ జూలై 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నేషనల్ క్యాపిటల్ రీజియన్ లో పెట్రోల్, డీజిల్ వాహనాలకు నిర్దేశించిన వయో పరిమితి బీఎస్-6 ప్రమాణాలు కలిగిన వాహనాలకు సైతం వర్తిస్తుందా? లేదా? అని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 28న విచారించనున్నది. వాస్తవానికి పెట్రోల్ వాహనాలకు 15 సంవత్సరాలు, డీజిల్ వాహనాలకు కేవలం పదేళ్లు మాత్రమే వయో పరిమితి ఉంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ బెంచ్ ముందుకు వచ్చిన పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. ఈ విషయం చాలా ముఖ్యమైందని.. కోర్టు సూచనలను విస్మరించి ప్రభుత్వం నియమాలను అమలు చేయడం లేదని పిటిషన్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఢిల్లీలోని కాలుష్యాన్ని నియంత్రించడానికి సుప్రీంకోర్టు ఇప్పటికే వాహనాలకు వయో పరిమితులను నిర్ణయించిందని న్యాయవాది తెలిపారు. కోర్టు ఆమోదం లేకుండా వాటిని మార్చే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కొత్త టెక్నాలజీ వాహనాలకు పాత నియమాలే వర్తిస్తాయో లేదో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, అందరి దృష్టి ఈ నెల 28న జరిగే విచారణపై ఉన్నది. ఎన్సీఆర్‌లో నడుస్తున్న కొత్త బీఎస్-6 వాహనాలను కూడా నిర్దిష్ట సమయం తర్వాత నిలిపివేస్తారా? లేదంటే ఉపశమనం ఇస్తారా? అనేది వేసి చూడాల్సిందే. చట్టం ప్రకారం, ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం లో డీజిల్ వాహనాల ప్రస్తుత జీవితకాలం 10 సంవత్సరాలు. అన్ని పెట్రోల్ వాహనాలకు 15 సంవత్సరాలు. పెరుగుతున్న కాలుష్య స్థాయిలను తగ్గించే ప్రయత్నంలో 2015లో భారతదేశ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఎన్సీఆర్‌లో పదేళ్ల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నడపడానికి అనుమతించకూడదని ఆదేశించిందని పలు నివేదికలు పేర్కొన్నాయి.